విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

సూర్య మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర-కామవరపుకోట: ఆర్యవైశ్య ప్రముఖుడు, వ్యాపారవేత్త బొచ్చు సూర్య మృతికి సీపీఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు ప్రగాఢ సంతాపం తెలిపారు. బచ్చు సూర్యం ఎరువులు వ్యాపారంలో రైతులకు నాణ్యమైన ఎరువులు అందించేవారన్నారు. బస్తాలు ఎగుమతి దిగుమతుల్లో హమాలి కార్మికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించే వారని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతికి సీపీఐ నాయకులు జీ సత్యనారాయణ, ఎం దుర్గారావు, స్వామి దాసు, దొడ్డకుల నాగరాజు, శ్రీనివాసరావు సంతాపం తెలిపారు.

ప్రమాద కుటుంబాలకు సచివాలయ సిబ్బంది అండ

విశాలాంధ్ర-వేలేరుపాడు: ఇటీవల అగ్నిప్రమాదం వల్ల సర్వం నష్టపోయిన కన్నాయిగుట్ట గ్రామ కుటుంబాలకు మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బంది అండగా నిలిచారు. అగ్ని ప్రమాదానికి గురైన 27 కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి నిత్యవసర సరుకులు, ప్లాస్టిక్స్, స్టీల్ సామాగ్రితో పాటు దుస్తులు, దుప్పట్లు అందజేశారు. రెక్కల కష్టం మీద పేద కుటుంబాలు కూడబెట్టుకున్న ఆస్తిని ఒక్కసారిగా కోల్పోయారని మరింత మంది దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

జనసేన ఆవిర్భావ సభ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-తణుకు: జనసేన పార్టీ పదో ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు పవన్ కల్యాణ్ మంగళగిరి పార్టీ కార్యాలయం నుంచి వారాహి వాహనంలో రోడ్డు మార్గాన సాయంత్రానికి మచిలీపట్నం చేరుకుంటారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు అత్యధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పాల్గొంటారని, వివిధ జిల్లాల నుంచి వచ్చే పార్టీ అభిమానులు సుమారు 6 లక్షల వరకు ఉంటారని తెలిపారు.

ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్ట్

విశాలాంధ్ర-ఉండి: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉండి ప్రధాన కూడలిలో ఆకివీడు రూరల్ సీఐ గీత రామకృష్ణ ఆధ్వర్యంలో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరగాలని డబ్బు పంపిణీ జరగకూడదనే ఉద్దేశంతో ఉండి ప్రధాన కూడలి చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి కార్లను, అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీల్లో ఉండి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఉండి పెదవంతెన సెంటర్‌లోని ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను భీమవరం ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు పర్యవేక్షించారు. అడిషనల్ ఎస్పీతో ఆకివీడు రూరల్ సీఐ గీతా రామకృష్ణ, ఉండి ఎస్ఐ గంగాధర్ రావు ఉన్నారు.

రూ.20 లక్షలతో 3 మినీ బోర్లు, ట్యాంకుల ఏర్పాటు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ఎల్ఎస్ఎం సంస్థ రూ.20 లక్షలతో 3 బోర్లు, మినీ ట్యాంకులు ఏర్పాటు చేసినట్లు పరిం పూడి గ్రామపంచాయతీ సర్పంచి ముప్పిడి విజయ కుమారి తెలిపారు. తారక రామా నగర్, చేపలపేట ఏరియా, బ్రహ్మల కాలనీలో తాగునీటి ఎద్దడి నివారణకు బోర్లు వేయించమని సంస్థకు విజ్ఞప్తి చేయగా తక్షణం స్పందించి ఎల్ఎస్ఎం సంస్థ డైరెక్టర్ మల్లిపూడి దేవ సహాయం స్పందించినందుకు వారికి సర్పంచ్ విజయ కుమారి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఎస్ఎం సంస్థ సిబ్బంది శామ్యూల్ కనకరాజు, సోమేశ్వరరావు, దుర్గాప్రసాద్, కృష్ణ కాంత్, వార్డు సభ్యులు శివాజీ, గణేష్, బూచి, త్రిమూర్తులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఏలూరు: హేలాపురి లైన్స్‌క్లబ్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఆర్ పేట కేవీ సింగ్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి పక్కన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని లైన్స్ క్లబ్ ఏలూరు జిల్లా గవర్నర్ డాక్టర్ వి.కె పంకజాక్షన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రోడ్డుపై వెళ్లే పాద చారులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఏలూరు హేలాపురి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దాసర గణేష్, కార్యదర్శి కె. శ్రీరామమూర్తి, ట్రెజరర్ ఆర్.పద్మకుమారి, లేళ్ల వెంకటేశ్వరరావు, కిషోర్, రెడ్ క్రాస్ వాలంటీర్లు వి నాగరాజు, కే శ్రీనివాస్, మహమ్మద్ సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహనుండాలి

విశాలాంధ్ర-భీమవరం: వినియోగదారులు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కన్స్యూమర్ రైట్స్ జిల్లా చైర్మన్ కె.కోదండరామమూర్తి అన్నారు. ఆదివారం డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో 'కన్స్యూమర్ రైట్స్' వర్కుషాపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 2019 వినియోగదారుల చట్టం మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. వినియోగదారులు తమ హక్కులు కాపాడుకోడానికి చట్టం రక్షణ కల్పించిందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రఘురామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.చిత్రబాను, చెల్లబోయిన రంగారావు, అశోక్, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్యశిబిరం అభినందనీయం

విశాలాంధ్ర-భీమవరం: గుండె వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ అన్నారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రంలో హైదరాబాద్‌కు చెందిన శ్రీ లక్ష్మీ గాయత్రి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గుండె వైద్య శిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రోగులకు ఈసీజీ, ఎకో పరీక్షలు నిర్వహించి యాంజియోగ్రామ్‌లు, స్టెంట్లు, బైపాస్ సర్జరీలు చేయాల్సిన వారిని గుర్తించారు. ముందుగా కమీషనర్ శివరామకృష్ణకు ఎకో ద్వారా గుండె పరీక్ష చేశారు. వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజు, కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు, కో-ఆర్డినేటర్ ఎంవీ రామరాజు, వై.రణదివె పాల్గొన్నారు.

సబ్ ప్లాన్ నిధులు దళితులకే ఖర్చుచేయాలి

విశాలాంధ్ర-ఉండి: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా దళిత పేటల అభివృద్ధికే ఖర్చు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ డిమాండ్ చేశారు. ఉండి మండలం చెరుకువాడ పెదపేట యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన నూతన కమిటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నన్నేటి పుష్పరాజ్ ముందుగా చెరుకువాడ మెయిన్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు నేతల సువర్ణ రాజు, బందెల ప్రమీల, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నన్నేటి నాగరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-ఏలూరు: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు చెప్పారు.ఏలూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆయన ఆదివారం సందర్శించారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, భీమవరం, నర్సాపురం, కొవ్వూరు డివిజన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందికి, ఎన్నికల సామాగ్రిని బ్యాలెట్ బాక్సులను, బ్యాలెట్ పత్రాలను అందజేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం ఉదయం గం.8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 1105 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతించబడవన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన 14 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదానిని ఓటర్లు తీసుకురావల్సి ఉంది. వారిని మాత్రమే ఓటు వేసేందుకు అనుమతిస్తారన్నారు. పోలింగ్ స్టేషన్ కు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రతీ పోలింగ్ స్టేషన్ లో ఒక ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు ఇతర పోలింగ్ సిబ్బంది, ఒక మైక్రో అబ్జర్వర్ , ఒక వెబ్ కాస్టర్ ఉంటారు, వారితోపాటు పోలింగ్ ఏజెంట్లు ఉంటారు. సదరు పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలను ప్రతీ పోలింగ్ స్టేషన్ లో ప్రదర్శిస్తారు. ఓటు వేసేవారిని గుర్తించేందుకు ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఎంపిడిఓ లు, మునిసిపల్ కమీషనర్ లు ధృవీకరించి పోలింగ్ కేంద్రంలోని పంపుతారు. తమకు అందించిన ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. వీరికి ప్రత్యేక ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ చార్జి జాయింట్ కలెక్టర్ ఎం. సూర్యతేజ, ఏలూరు డిఆర్ఓ ఎవిఎన్ఎస్ మూర్తి, జెడ్పి సిఇఓ కె. రవికుమార్, డిఆర్ డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు, జంగారెడ్డిగూడెం, భీమవరం ఆర్డిఓలు కె. పెంచల కిషోర్, డా. ఝాన్సీరాణి, డి. రాజు, డిఎస్పీలు పైడేశ్వరరావు, కృష్ణంరాజు, ఏలూరు తహశీల్దారు బి. సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఐదు పోలింగ్ కేంద్రాలు రెడీ

సోమవారం ఎన్నికలు జరిగే ఐదు పోలింగ్ కేంద్రాలు ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, నర్సాపురం, భీమవరం ఎంపీడీఓ కార్యాలయాల్లో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామన్నారు. మొత్తం 1105 ఓటర్లు ఉండగా వారిలో 856 మంది ఎంపిటిసిలు, 48 మంది జెడ్పిటిసిలు, 180 మంది కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, 21 మంది ఎక్స్ అఫీసియో సభ్యులు ఉన్నారని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు సిబ్బంది6 గురు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 12 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 6 గురు ఇతర పోలింగ్ సిబ్బంది, 7 గురు మైక్రో అబ్జర్వర్లు, 5 గురు జోనల్ అధికారులను నియమించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సిసి కెమేరాల ఏర్పాటు చేశామన్నారు. సుమారు 437 మంది డిఎస్ పి స్థాయి నుంచి వివిధ స్థాయిల వరకు పోలీసు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

భీమవరంలోనూ...నేడు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికకు నర్సాపురం డివిజన్ పరిధిలో భీమవరం ఎంపీడీవో కార్యాలయం పోలింగ్‌కి సర్వం సిద్ధం చేశారు. దీనిలో తొమ్మిది మండలాలు, ఆకివీడు నగర పంచాయతీలలో 201 ఓట్లు ఉన్నాయి. ఒక ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ, జడ్పీటీసీలు ఎంపీటీసీలు, ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

తాత్కాలిక ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన విభాగంలో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతున్నారు. శ్రీవారి నిత్యాన్నదానంలో కాంట్రాక్టు పద్ధతిలో 55మంది 10సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వీరికి ప్రయివేటు కాంట్రాక్టర్ ద్వారా నెలకు రూ.12,470/ జీతం చెల్లిస్తున్నారు. జనవరిలో వీరిలో 10మందికి రూ.18,000 మరో 10మందికి 15వేల జీతాలు పెంచారు. దీంతో జనవరి 7న మిగిలిన 35 మంది తాము కూడా 10సంవత్సరాలుగా పనిచేస్తున్నాము జీతాలు పెంచాలని దేవస్థానం అధికారులను వేడుకున్నారు. మీకాంట్రాక్టర్‌తో మాట్లాడుకోండని, తమకు సంబంధం లేదని తెలుపగా, అదేరోజు అన్నదాన భవనం ముందు నిరసన తెలిపారు. దీంతో జనవరి 8న నిరసన తెలిపిన 35మందిని విధుల నుంచి తొలగించి నూతనంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నారు. అప్పటినుండి ఈరోజువరకు అధికారుల చుట్టూ తిరుగుతూ విధుల్లోకి తీసుకోండి అని మొరపెట్టుకున్నా న్యాయం జరగడంలేదు. ఒక్కరోజు నిరసన తెలిపినందుకే తమ మీద ఇంత కక్షసాధింపు చర్యకు పాల్పడతారా అని మొరపెట్టుకుంటున్నారు. దేవస్థానంలో పనిచేసే శాశ్వత ఉద్యోగులపై ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా, నిరసనలు తెలిపినా, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడానికి సాహసం చేయరు. వారికి ఒక న్యాయం తమకొక న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు. దేవస్థానం అధికారులు తక్షణమే స్పందించి అన్నదాన సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకునేలా లేబర్ కాంట్రాక్టర్‌ని ఆదేశించాలని కోరుతున్నారు.

ఆక్రమణల తొలగింపుపై అధికారుల్లో కదలిక

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీ గూడెం బస్టాండ్‌లో అనధికారికంగా ఉన్న ఆక్రమణలు తొలగించే ప్రయత్నా లను అధికారులు చేపట్టారు. మేజర్ పంచాయతీ ధర్మాజీ గూడెం నుంచి రోజూ వందల మంది వివిధ ప్రాం తాలకు వెళు తుంటారు. కాని ప్రయాణి కులు కూర్చోవటానికి, నిలబడటానికి జాగా లేదు. వాహనాల కోసం రోడ్డుపైనే పడిగాపులు పడాల్సి వస్తోంది. మహిళా ప్రయాణికులు పడే అవస్థలు చెప్పనలవిగా ఉన్నాయి. కనీసం మూత్ర శాల కూడా లేకపోవటం వల్ల వీరు దీన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై ప్రయాణికులు ఉండటం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయంగా కలుగుతోంది. బస్టాండ్ ఆవరణంతా ఆక్రమణలమయం కావటంతో ప్రయాణికు లతోపాటు ప్రజలు తీవ్ర అగచాట్లు పడుతున్నారు. ఆక్రమ ణలు తొలగించాలని కొన్నేళ్లుగా కోరుతుండటంతో అధికా రుల్లో కాస్త కదలిక వచ్చింది. వీటిని తొలగించే బాధ్యతను పంచాయతీకి అప్పగించారు. దీంతో ఆక్రమణదారులకు పంచాయతీ నోటీసులు ఇచ్చింది. బస్టాండ్ పరిధిని ఆక్ర మించుకున్న దాదాపు 27 మందికి నోటీసులు అందచేశారు. ఇవేకాక గ్రామంలో ఆర్అండ్‌బి మార్జిన్లలో ఉన్న దుకాణాలను తొలగించాలని, వీటిని తొలగించకపోతే హైకోర్టుకు వెళ్తామని గ్రామంలో కొందరు అధికారులను హెచ్చరించారు. దీంతో అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామంలో రోడ్డు మార్జిన్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ కొందరు జీవనం సాగిస్తున్నారు. ఈ ఆక్రమణలు తొలగిస్తే కొందరు జీవనాధారం కోల్పోతారు. కాని గత ప్రభుత్వ పాలనలో కొందరు వ్యక్తుల ప్రోత్సాహంతో ఆక్రమణలను తొలగించారు. ఈ బాధితుల్లో కొందరు అందరికి ఒకే న్యాయం ఉండాలని బస్టాండులోని, ఆర్& బి మార్జిన్‌లో ఆక్రమణలు తొలగించాలని పట్టుపడు తున్నారు. ఇవి తొలగించటం పూర్తి స్థాయిలో జరుగు తుందా? అనే అనుమానాలు ఉన్నాయి. అదే జరిగితే ఆక్రమణల తొలగింపు ద్వారా ఉపాధి కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-భీమవరంటౌన్: రాజకీయాల్లో విశ్వసనీయతను, నమ్మకాన్ని పెంచిన నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అయితే, నేడు ఆయన కుమారుడు, ముఖ్యమంత్రి జగన్ తండ్రి బాటలోనే నడుస్తూ ప్రజల్లో రాజకీయాల పట్ల విశ్వాసం పెంచే విధంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున జరిగాయి. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు పంపిణీ చేశారు.

కైకలూరు: వైసీపీ 13వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కైకలూరు మార్కెట్ సెంటర్ లోని దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రత్యేక కేక్‌ను కట్ చేశారు. కైకలూరు సర్పంచ్ డీఎం నవరత్న కుమారి, ఏఎంసి చైర్మన్ దండే పుష్పలత, మండల వైసీపీ అధ్యక్షులు బత్రాజు శివాజీ, జడ్పిటిసి సభ్యురాలు కూరెళ్ల బేబీ, మండల వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఎంపీటీసీలు మంగినేని రామకృష్ణ, మూడెడ్ల శశికళ, పెనుమత్స సూర్యనారాయణ రాజు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బలే నాగరాజు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చెరుకువాడ బాలరామరాజు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉంగుటూరు జెడ్పీటీసీ సభ్యురాలు సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి కేక్ కట్ చేశారు. ఏలూరు జిల్లా పంచాయతీ రాజ్ సెల్ అధ్యక్షులు పుప్పాల గోపి, విశ్రాంతి ఎంఈఓ సాల్మన్‌రాజ్ పాల్గొన్నారు. నారాయణపురంలో జరిగిన కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ మరడ వెంకట మంగారావు ఆధ్వర్యంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బండారు నాగరాజు, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. చేబ్రోలులో ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యమని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. వైసిపి13వ ఆవిర్భావ దినోత్సవం రాజవరంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి తుక్కయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిర్వహించారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, ఎంపీటీసీ కొండేపాటి చింతయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు విస్సు బాబు, కంచర్ల అన్నవరం, వార్డ్ మెంబర్లు ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు, కుంచె నాగలక్ష్మి, భీమడోలు వెంకట్రావు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిడమర్రు: నిడమర్రు మండలం బువ్వనపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) పాల్గొని జెండా ఎగురవేసి, కేక్ కట్ చేశారు. సర్పంచ్‌లు కిలారి సత్యవతి, మూరా అలంకారం, ఎంపీపీ దండు వెంకటరామరాజు (అర్తవరం రాము), వైసీపీ కన్వీనర్లు దండు రాము, సత్య కుమార్, వెజ్జు వెంకటేశ్వరరావు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ మండల అధ్యక్షుడు గొడ్డటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. మండల పరిషత్ అధ్యక్షులు గంజిమాల రామారావు, వెస్ట్రన్ డెల్టా బోర్డ్ చైర్మన్ గంజిమాల దేవి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు మట్టా సత్తిపండు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మండల పరిషత్ మాజీ అధ్యక్షులు మట్టా సత్తిపండు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు గంటా శ్రీనివాస్, కొత్త అయ్యప్ప, చీమకుర్తి సత్యనారాయణ, పూలపల్లి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

తణుకు: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తణుకు పట్టణ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఎగరేసి, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, తణుకు పట్టణ అధ్యక్షులు మంగెన సూర్య, ఏఎంసి వైస్ చైర్మన్ మారిశెట్టి శంకర్, ఇందుగపల్లి బలరామ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం స్థానిక ఎమ్మెల్యే ఎలిజా క్యాంప్ కార్యాలయం వద్ద వైసీపీ పట్టణ అధ్యక్షులు పీపీఎన్ చంద్రరావు అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్ చైర్మన్లు కంచర్ల వాసవి రత్నం, ముప్పిడి వీరాంజ నేయులు, జెడ్పిటిసి పోల్నాటి బాబ్జి, మూడు జిల్లాల శిశు సంక్షేమ రీజనల్ చైర్మన్ వందనపు సాయి బాల పద్మ, చింతలపూడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాత కుంట్ల రవికుమార్, నాయకులు, కార్యకర్తలు మహిళలు, పాల్గొన్నారు.

లింగపాలెం: వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని కొత్తపల్లిలో జరిపారు. పార్టీ మండల అధ్యక్షులు కొఠారు మోహన్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ దంపతులు వడ్లాని హరినాధరాజు, వడ్లాని శ్రీలలిత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. మండల నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ - ఏలూరు

సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలము నోటీసు

Roc.No.2773/A1/2015 తేది : 09-03-2023

ఏలూరు నగరపాలక సంస్థ ఆధీనములో గల పత్తేబాద బృందావనం పార్క్ నిర్వహణ నిమిత్తం ది. 01.04.2023 వ తేది నుండి 31.03.2026 వరకు లీజుకిచ్చుటకు ది. 18.03.2023 వ తేది ఉదయం గం॥ 11.00లకు ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయము నందు టెండర్ మరియు బహిరంగవేలము నిర్వహించబడును.

బహిరంగ వేలమునకు పాల్గొనదలచిన వారు మరియు టెండరు దార్లకు

వ.నెం	గుత్త వివరము	అంచనా మొత్తము పార్క్ లీజు మూడు నెలలకు	చెల్లించవలసిన ధరావత్తు ఏదైనా జాతీయ బ్యాంకు నుండి తీసిన డి.డి.రూపములో(రూ.లలో)	స్వాల్వెన్సీ సర్టిఫికెట్ లేదా డి.డి.రూపములో
1.	పత్తేబాద బృందావనం పార్క్ నిర్వహణ నిమిత్తం	25,400/-	రూ.10,000/-	రూ.1,00,000/-

టెండరు షెడ్యూలు ఖరీదు - 2,000/- లు
టెండరు షెడ్యూలు ఖరీదు మున్సిపల్ ఖజానాలో చెల్లించుటకు
ఆఖరి తేది. 17.03.2023 సాయంత్రము గం. 5.00 లోపు ఇతర విషయములకు
ఆఫీసు పనిచేయు వేళలలో రెవెన్యూ విభాగము నందు తెలుసుకొనవలయును.
సంప్రదించవలసిన ఫోన్ నెం. 9849907144,9885761802.

కమీషనర్,
నగరపాలక సంస్థ ఏలూరు.

డంపింగ్ యార్డ్ తక్షణమే తరలించాలి

విశాలాంధ్ర-పెంటపాడు: మండలంలోని వల్లూరుపల్లిలో ఎస్సీలు తరతరాల నుంచి ఉపయోగించుకుంటున్న ఐదు ఎకరాల శ్మశానవాటికను క్రమబద్ధీకరించి, హద్దులు వేసి దళితులకు అప్పగించాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం వల్లూరు పల్లి గ్రామ నాయకులతో కలిసి వెళ్లి ఎస్సీ శ్మశాన వాటిక పరిశీలించారు. గతంలో దళితులకు శ్మశాన వాటిక జీవోలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వాలు, అధికారులు పట్టించు కోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికగా ఎస్సీలకు శ్మశాన వాటికకు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయాన్ని అభినందించారు. ప్రస్తుతం దళితులు ఉపయోగించుకుంటున్న శ్మశాన వాటికలో గ్రామంలో ఉన్న చెత్తను దూరంగా ఉన్న ఎస్సీ శ్మశాన వాటికలో పడేస్తున్నారని, డంపింగ్ యార్డ్‌గా ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామ పెద్దలు, అధికారులు దళితులు ఉపయోగిం చుకుంటున్న స్మశాన వాటిక పూర్తిస్థాయిలో వారికి అప్పగించాలని కోరారు. కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మెరుపే జాన్ రాజు, దళిత డప్పుకళా కారుల సంఘం జిల్లా కార్యదర్శి దిద్దే నాగేశ్వరావు, ఎంఆర్పిఎస్ పెంటపాడు మండల కన్వీనర్ ఉండ్రాజవరపు ప్రభాకర్, సిర్రా శ్రీను, బాదంపూడి శివాజీ, మరలపూడి మహేష్, బాదంపూడి సురేష్ బాబు మల్లాది శ్రీరాములు పాల్గొన్నారు.